

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
మంగళవారం 7 అక్టోబర్ 2025 - పేజీలు 8






# అవార్డులు ప్రజారోగ్య కార్మికులకు అంకితం

- నగరపాలక సంస్థకు అవార్డుల పంట
- కోవెలమూడి రవీంద్ర, పులి శ్రీనివాసులు

**గుంటూరు మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు 2025లో జిఎంసికి అందిన అవార్డ్ ప్రజారోగ్య కార్మికులకే అంకితమనీ, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. లిసోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో దేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రాష్ట్ర స్థాయి స్వచ్ఛ అవార్డ్ 2025 కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డ్ అందుకున్న నగర మేయర్, కమిషనర్లు మాట్లాడుతూ దేశం, రాష్ట్రం ఎక్కడైనా స్వచ్ఛ అవార్డ్ అంటే తప్పనిసరిగా గుంటూరు నగరపాలక సంస్థ నిలిచేలా గత ఏడాది కాలంగా ప్రజారోగ్య రంగాన్ని తీర్చిదిద్దామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల గుంటూరు జిల్లా స్థాయి బహుకరణ కార్యక్రమం సోమవారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ఉత్తమ స్వచ్ఛత వారియర్స్ (పారిశుధ్య కార్మికులు) గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన కల్లా సుమలతకు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందించారన్నారు. ప్రజారోగ్య విభాగ పటిష్టకు అదనపు కార్మికులు, వాహనాలు అందుబాటులో ఉంచడం, డ్రైన్లపై ఆక్రమణల తొలగింపు, స్థానిక ప్రజా ప్రతినిధులైన కార్పొరేటర్లను భాగస్వాములను చేయడం, వార్డ్ లలో మెరుగైన పర్యవేక్షణకు ఎలక్షన్ వార్డ్‌కి ఒక ఇన్స్పెక్టర్‌ని కేటాయించడం ద్వారా పారిశుధ్య విభాగంలో పెను మార్పులు సాధ్యమయ్యాయన్నారు.





# శరవేగంగా... రోడ్డు నిర్మాణం

**గురజాల మేజర్ న్యూస్ :** గురజాల మండలం చర్లగుడిపాడు గ్రామం నుండి జనార్ధనపురం గ్రామం వెళ్ళు తారు రోడ్డు పనులు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గురజాల మండల అధ్యక్షులు "జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ" చేతుల మీదగా సోమవారం మొదలు పెట్టారు. దీంతో ఈ ప్రాంత వాసులు చిరకాల వాంచను ఎమ్మెల్యే యరపతినేని తీర్చారు. ఈ కార్యక్రమంలో చర్లగుడిపాడు నాయకులు పల్చూరి నాగేశ్వరావు, జనార్ధనపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పశువుల శాల నిర్మాణానికి చర్యలు తీసుకోండి

3 లో





# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)లో అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రతీ అర్జీ పరిశీలించాల్సించి స్పష్టమైన పరిష్కారం చూపాలని అన్నారు. పి.జి.ఆర్.ఎస్ లో ప్రజలు తమ సమస్యలు పరిష్కారం దిశగా వ్యయ ప్రయాసలకు గురై వస్తారని వాటికి మంచి పరిష్కారం చూపినప్పుడే సంతృప్తి

మిగతా 3వ పేజీలో

# సమస్యలు పరిష్కరించాలని తహాశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా



**తెనాలి, మేజర్ న్యూస్ :**
సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కొల్లిపర తహసిల్దార్ కార్యాలయం వద్ద గుడిబండివారిపాలెం కాలనీ వాసులు సోమవారం ధర్నా నిర్వహించారు. గ్రీవెన్స్ లో డిప్యూటీ తాసిల్దార్ కు హౌసింగ్ కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించారు. దీనికి స్పందించిన ఎంపీడీవో వి విజయలక్ష్మి ఈవోపీఆర్డి పంచాయతీ కార్యదర్శి అలకానంద తో కలసి కాలనీని సందర్శించారు. తక్షణమే రెండు రూ. 2 లక్షలతో రహదారులకు గ్రావెల్ తోలించటం పోయిన చోట విద్యుత్తు లైట్లు రెండు రోజులు వేయించటం గడ్డి మందు దోమల నివారణ మందులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చందూరు పద్మ పి శ్రీలత సయ్యద్ రెహానా కే దుర్గా సొంటి శివ నాగ దుర్గ ఎం వెంకటేష్ చందోలు పద్మ మాచర్ల తులసిమ్మ ఫేక్ సర్తాజ్ కె. వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ లాబొరేటరీస్ (హైదరాబాద్) వారు నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ ఫార్మసీ కళాశాల లో సోమవారం భారతీయ బహుళ జాతి ఔషధ తయారీ సంస్థ దీవిస్ లాబొరేటరీస్ వారు నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. వి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి దివిస్ లాబొరేటరీస్ హెచ్. ఆర్. డి. ప్రతినిధి కె. రామకృష్ణ గారి పర్యవేక్షణలో విద్యార్థులకు వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూ లో ఎంపిక చేసిన వారందరికీ దివిస్ లాబొరేటరీస్ మేనేజ్ మెంట్ వారు నెల రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్. ఆర్. డి. మేనేజర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు , వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య , డాక్టర్ ఎ. ప్రత్యూష, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి. బ్రహ్మ శ్రీనివాస రావు, సభ్యులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం తయారీ కేసులో సీఎం నిర్ణయం సముచితం

**– ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :**
అన్నమయ్య జిల్లా ములకల చెరువులో బయటపడిన కల్తీ మద్యం తయారీ కేంద్రం కేసులో ప్రభుత్వ నిర్ణయాన్ని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్వాగతించారు.

ఈ ఘటనలో మొత్తం 14 మందిని గుర్తించిన పోలీసుల చర్యలను అభినందించిన ఆయన, ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేయడం ప్రజలలో నమ్మకం కలిగించే విషయం అని పేర్కొన్నారు. టీడీపీ నేతలు జయచంద్రా రెడ్డి, సురేంద్ర నాయుడుల ప్రమేయం బయటపడిన నేపథ్యంలో వారిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయడం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిష్పక్షపాత పాలనకు కట్టుబడి ఉన్నారని జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. తప్పు చేసిన వారెవరైనా చేసింది క్షమించరాని నేరమని, పార్టీ క్రమశిక్షణకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే దిశగా ఎల్లప్పుడూ నిబద్ధతతో ముందుకు సాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# నరసరావుపేటలో రూ.16.13 లక్షలతో నూతన సీసీ రోడ్డు, సైడ్ కాల్వ ప్రారంభోత్సవం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట 1వ వార్డులోని స్వర్గీయ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ వనమా సుబ్బారావు ఇంటి లైన్‌లో రూ. 16.13 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు మరియు సైడ్ కాల్వను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఉమ్మడి కూటమి నాయకుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించబడింది ఈ సందర్భంగా 1వ వార్డు ప్రజలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇప్పటికే అనేక సీసీ రోడ్లు, కల్వర్టులు, సైడ్ కాలువల నిర్మాణాన్ని పూర్తి చేయించారని స్థానికులు కొనియాడారు. అభివృద్ధి నిధుల కోసం సంబంధిత శాఖ మంత్రులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిని కలిసి నిధులు మంజూరు చేయించేందుకు ఆయన చేసిన కృషి ఫలితంగా నరసరావుపేట నియోజకవర్గానికి ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి మరియు సంక్షేమం ధ్యేయంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. నరసరావుపేట నియోజకవర్గం అభివృద్ధిలో ఆయన చేస్తున్న కృషి ప్రశంసనీయం అని అన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తూ, అవసరమైన నిధులను మంజూరు చేస్తున్నారని, దీని ఫలితంగా నియోజకవర్గంలో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు వెల్లడించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన సీసీ రోడ్డు, సైడ్ కాల్వ నిర్మాణాన్ని స్వాగతించారు.

# శిరిగిరిపాడులో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**– కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన కుర్రి శివారెడ్డి**



**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి మండలం, శిరిగిరిపాడు గ్రామంలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. ఎంపీపీ గ్రాంట్ ద్వారా రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కుర్రి శివారెడ్డి మాట్లాడుతూ., గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా మార్గాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అభివృద్ధి పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక, సామా జిక పరిస్థితులు మెరుగుపడతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# 75త్యాళ్లూరు హైస్కూల్ కు "స్వచ్ఛ ఆంధ్ర" పురస్కారం ప్రదానం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే "స్వచ్ఛ ఆంధ్ర" పురస్కారానికి పాఠశాలల విభాగంలో జిల్లా స్థాయిలో ఎంపికైన పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం నరసరావుపేట టౌన్ హాల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు అరవింద్ బాబు,పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా "స్వచ్ఛాంధ్ర పురస్కారాన్ని" పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డికి అందజేసారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ జీ.కోటేశ్వరరావు, పల్నాడు డిఈఓ ఎల్. చంద్రకళ,జిల్లా ఉన్నతాధికారులు, కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, పెదకూరపాడు మండల ఎంఈఓలు వై.ప్రసాద్ రావు, టి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా "స్వచ్ఛ ఆంధ్ర" పురస్కారానికి ఎంపికైన పాఠశాల హెచ్.ఎం శ్రీనివాస రెడ్డిని,ఉపాధ్యాయులను, ఇతర సిబ్బందిని పల్నాడు డిఈఓ ఎల్. చంద్రకళ,సత్తెనపల్లి డివైఈఓ ఏసుబాబు,ఎస్ఎంసి చైర్మన్ జీవి. హనుమంత రావు, గ్రామ పెద్దలు అభినందించారు.

# న్యాయం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**– జిల్లా వకుల్ జిందాల్**



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజలకు సులభంగా న్యాయం అందించటం కోసమే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోనీ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో పాల్గొని జిల్లా ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి ప్రజా సమస్యలపై త్వరితగతిన స్పందించి, నిర్ణీత గడువులోగా చట్ట పరమైన పరిష్కారం చూపాలని అన్ని పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల అర్జీలు పునరావృతం కాకుండా, ఒక్కసారి వచ్చిన ఫిర్యాదును పూర్తి స్థాయిలో విచారించి, చట్ట పరిధిలో పరిష్కారం చూపేవిధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, బాధితులకు పోలీసు శాఖ ఒక భరోసా నింపే సంస్థగా నిలవాలి అని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, ఆర్థిక వివాదాలు, ఇతర పలు వ్యక్తిగత మరియు సామాజిక సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ మరియు సంబంధిత పోలీసు అధికారులు స్వీకరించి, వాటిపై తగిన చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ(అడ్మిన్) G V రమణమూర్తి, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, గుంటూరు ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం.శ్రీనివాసరావు, P-G R S సీఐ బిలాలుద్దిన్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిత గుంటూరు ఆవిష్కృతం కావాలి : జిల్లా కలెక్టర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** జిల్లాను పచ్చదనంతో నింపి హరిత గుంటూరును ఆవిష్కృతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వనం – మనం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల ఎస్. ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. హరిత గుంటూరు జిల్లాలో అన్ని శాఖలు సమష్టిగా, సమన్వయంతో పనిచేయాలని అన్నారు. విద్యా సంస్థలు, ఇతర కార్యాలయాలు, ఖాళీ స్థలాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి శాఖకు నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని సాధించిన లక్ష్యాలుపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీలో మొక్కలు నాటుటకు కార్యాచరణ సమర్పించాలని అన్నారు. జిల్లా అటవీ అధికారి హిమ శైలజ మాట్లాడుతూ 2,443 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉన్న జిల్లాలో కేవలం 47.80 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో, 1.90 శాతం మేర మాత్రమే పచ్చదం ఉందన్నారు. మిషన్ హరిత ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా 2029 సంవత్సరం నాటికి 37 శాతం పచ్చదనం ఉండాలన్నారు. 2025 – 26 సంవత్సరంలో అన్ని శాఖల సమన్వయంతో 330 హెక్టార్లలో మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించగా 503 హెక్టార్లలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. 2026 – 27 సంవత్సరంలో 311 హెక్టార్లలోను, 2027 – 28 సంవత్సరంలో 335 హెక్టార్లలోను, 2028 – 29 సంవత్సరంలో 344 హెక్టార్లలోను, 2029 –30 సంవత్సరంలో 365 హెక్టార్లలోను పచ్చదనం పెంచుటకు లక్ష్యంగా ఉందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజా వలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, ముఖ్య ప్రణాళిక అధికారి శేషశ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం







- రాష్ట్ర స్థాయిలో అవార్డుకు ఎంపికైన దళిత బహుజన రిసోర్స్ సెంటర్
- జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు
- జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**నరసరావుపేట మేజర్ న్యూస్:** పరిశుభ్రత పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహిస్తూ మన రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా మార్చే దిశగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ ఉన్నామని జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా తెలిపారు. సోమవారం జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు-2025 ప్రధానం కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. గత 9 నెలలుగా జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాము. జిల్లాలో 527 గ్రామ పంచాయతీలు, 6 పట్టణ స్థానిక సంస్థలు , 2 నగర పంచాయతీలు ఉన్నాయి. యు ఎల్ బి ఎస్ లో 93% ఇంటింటి వద్దే సేకరణ జరుగుతోంది. ఇందులో 42 శాతం చెత్త సేకరణ జరిగిన చోటే వేస్ట్ సెగరేషన్ కూడా జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో 100 శాతం ఇంటి వద్దే వేస్ట్ కలెక్షన్, చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. 1 యు ఎల్ బి లో ఈ వేస్ట్ కలెక్షన్ చేస్తున్నాం. డిసెంబర్ నాటికి అన్ని మున్సిపాలిటీల్లో ఒకసారి వాడి పడవేసే ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించనున్నామన్నారు. జిల్లాలో 80% లెగసీ వేస్ట్ ను ఇప్పటికే తొలగించడం జరిగింది. 1,42,000 హౌస్ హోల్డ్ కిచెన్ గార్డెనింగ్ చేసేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 466 క్లీన్లీ లెస్ టార్గెట్ యూనిట్స్ ని గుర్తించి వాటిని అక్టోబరు 2 నాటికి పూర్తిగా సుభ్రం చేస్తాం. 2788 పారిశుద్ధ్య కార్మికుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాం అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో , సర్ఫ్ మెప్మా విద్యా సంస్థలు, ఆంగన్‌వాడీలు, ఆసుపత్రులు, పర్యాటక ప్రదేశాలను భాగస్వాములను చేశాం అన్నారు. సర్క్యులర్ ఎకానమీ థీమ్‌లో భాగంగా 4 యుఎల్‌బిలు వ్యర్థాలను జిందాల్ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్‌కి తరలిస్తున్నాం. అలాగే మున్సిపల్ వ్యర్థాన్ని ఆర్‌డిఎఫ్ కోసం సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపే ప్రక్రియ కూడా నిర్వహిస్తున్నాం అన్నారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించి ప్రభుత్వం అవార్డులను ఏర్పాటు చేసింది. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ (తగ్గించటం, మళ్లీ ఉపయోగించడం, రీసైకిల్), సుస్థిర పద్ధతులలో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలను పరిగణన లోకి తీసుకొని మొత్తం 17 కేటగిరీలలో అవార్డులు ఇవ్వడం జరిగింది అన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర స్థాయిలో అవార్డుకు ఎంపికైన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ కు నా ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు ఈ రోజు ప్రదానం చేసారు. ఈ అవార్డులు కేవలం ఒక పోటీ మాత్రమే కాదు ఇది పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల మన అందరి నిబద్ధతను ప్రతిబింబించే ఒక ప్రజా ఉద్యమం అన్నారు. ఈ ఉద్యమాన్ని కొనసాగిద్దాం. స్వచ్ఛతలో మనతో మనమే పోటీ పడదాం. స్వచ్ఛ పల్నాడును సాకారం చేద్దామన్నారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతా అవార్డులను ప్రకటిస్తోందని, అదే బాటలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ప్రదానం చేయడం ద్వారా దేశంలోనే మొదటి స్వచ్ఛతా అవార్డులను అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ అవతరించిందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛతా ఎన్జీఓ గా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎంపికైంది వెల్లడించారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలు అవార్డులు దక్కించుకున్నాయన్నారు. అవార్డులు ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో పరిశుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ ( రెడ్యూస్ రీస్ రీసైకిల్), స్థిరమైన పద్ధతుల ప్రోత్సాహానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రకటించడం జరిగిందన్నారు. కార్యక్రమములో పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ప్రతి అర్జీ పరిష్కారమే లక్ష్యం..

### పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా


**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీల సత్వర పరిష్కారమే లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా జిల్లా నలుమూలలు నుండి వచ్చిన అర్జీదారులు నుండి అర్జీలను జిల్లా కలెక్టరు కృతికా శుక్లా స్వీకరించారు. జిల్లా కలెక్టరుతో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ లో 149 అర్జీలు అందాయని తెలిపారు. జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటి జాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలు తమ పరిధిలోనివి కానప్పుడు వెంటనే సంబందిత శాఖకు పరిష్కారం కోసం పంపాలని అధికారులకు కలెక్టరు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబన్న పోరాటం చారిత్రాత్మకం

### రేనాటి ముద్దు బిడ్డ ఓబన్న : గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** బ్రిటీష్ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా వడ్డే ఓబన్న వీరోచిత పోరాటం, త్యాగం, వీరత్వం భావితరాలకు స్ఫూర్తిదాయకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ లెజిస్లేటివ్, వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. వడ్డె ఓబన్న వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక తూర్పు శాసనసనసభ్యుల వారి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే నసీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ మొట్టమొదటి స్వాతంత్ర్య పోరాటయోధుడు, రేనాటి ముద్దుబిడ్డ వడ్డే ఓబన్న అని పేర్కొన్నారు. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి మిత్రునిగా, ఆయన ఉద్యమానికి సైన్యాధ్యక్షునిగా భారతావని బానిస సంకెళ్లు తెంచేందుకు వీర మరణం పొందారని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తెలుగునాట తొలిసారి సవాల్ చేసిన సైరా ఉయ్యాలవాడ నరసింహారెడ్డితో కలిసి తెల్ల దొరల గుండెల్లో వణుకు పుట్టించిన యోధుడని పేర్కొన్నారు. నేటి రాయలసీమగా పిలవబడే ఆనాటి రేనాటి ప్రాంతంతో ఓబన్న తండ్రి గ్రామ రక్షకునిగా పని చేశారన్నారు. అప్పట్లో గ్రామ రక్షకుల జీతాల రద్దు, రైతులపై అధిక పన్నులు, బలవంతపు శిస్తు వసూళ్లకు వ్యతిరేకంగా ఓబన్న పోరాట జెండా ఎత్తుకున్నారని వివరించారు. భారతావని కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవాలని చెప్పారు. ఓబన్న కేవలం 39 సంవత్సరాలకే బ్రిటీష్ దొరలతో పోరాడి వీర మరణం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలకులు గంజం రాఘవేంద్ర, కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, చల్లా ఆంజనేయ ప్రసాద్, చామర్తి ఆనంద్ సాగర్, వంగర ఏడుకొండలు, బత్తిని శంకర్, అచ్చి కిరణ్, గుంటి నరసింహారావు, కె.ఎం.ఇ.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# పశువుల శాల నిర్మాణానికి చర్యలు తీసుకోండి

### జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముఖ్యమంత్రి మాచర్ల పర్యటనలో ఇచ్చిన పశువుల శాల నిర్మాణం హామీ సాకారం చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మాచర్లలో పశువుల శాల ఏర్పాటు, జిల్లాలో నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. పశువుల శాల ప్రాంగణం లో పశువుల సంఖ్య ఆధారంగా నిర్మాణ ప్రణాళిక తయారు చేయాలని మాచర్ల మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. పశువుల శాల కోసం స్థల సేకరణ చేపట్టాలని తహసీల్దార్ కిరణ్ ను ఆదేశించారు. కుటుంబ నివాసాలకు దూరంగా హాస్టల్ ఉండేలా చూడాలన్నారు.

**కేంద్రీయ విద్యాలయానికి తాత్కాలిక భవనం అప్పగించండి**

జిల్లా కేంద్రం నరసరావు పేట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం నిర్వహణకు అన్ని వసతులతో కూడిన తాత్కాలిక భవనం అప్పగించాలని డీఈవో చంద్రకళను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఆదేశించారు. జిల్లాలో కేంద్రీయ విద్యాలయం కోసం 5 నుంచి 10 ఎకరాల అనువైన స్థలం సేకరించాలన్నారు. మాచర్లలో ప్రతిపాదన దశలో ఉన్న మరో కేంద్రీయ విద్యాలయానికి నీటి సరఫరా అందించే విషయంలో సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో మురళి, ఆర్డీవోలు రమణాకాంత్ రెడ్డి, మురళీ కృష్ణ, డీఈవో చంద్రకళ, తహసీల్దార్లు వేణుగోపాల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు


(మొదటి పేజీ తరువాయి)

కలుగుతుందని చెప్పారు. క్షేత్ర స్థాయిలోకి వెళ్లి వాస్తవాలు తెలుసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతీ ఆర్జీని నిర్దేశిత సమయంలో పరిష్కరించాల్సిందే అన్నారు. ఆర్జీలో వివరాలు ముందుగా అవగాహన చేసుకోవాలని, అర్జీ ప్రభుత్వ విధానాలకు సంబంధించిందా లేదా ఇతర అంశాలకు సంబంధించిందా చూడాలని ఆదేశించారు. ఆర్జీలకు సంబంధించి స్పష్టమైన, వాస్తవ వివరాలు మాత్రమే ఇవ్వాలని చెప్పారు. ప్రీ ఆడిట్ సక్రమంగా చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 220 అర్జీలు అందాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, పి.జి.ఆర్.ఎస్ నోడల్ అధికారి గంగారాజు, డిప్యూటీ కలెక్టర్ విజయ లక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కళ్యాణ చక్రవర్తి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. శంకర్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నేడు వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**గుంటూరు, మేజర్ న్యూస్:** వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొంటారని ఆమె తెలిపారు.

## బ్యూటీ పార్లర్లు, సెలూన్లు, జిమ్ సెంటర్లలో జీఎస్టీపై అవగాహన



**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా సోమవారం సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు విస్తృ స్థాయిలో నిర్వహించారు. గుంటూరు నగరంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, తాడేపల్లి, మంగళగిరి నగరపాలక సంస్థ పరిధిలో ఎంటిఎంసీ కమిషనర్ ఆలీంబాషా, తెనాలి, పొన్నూరు మున్సిపాలిటీలోనూ అన్ని మండలాల్లో మున్సిపల్ ,రెవెన్యూ, పంచాయతీ అధికారులు స్టేట్ జీఎస్టీ అధికారులతో కలిసి బ్యూటీ పార్లర్లు, సెలూన్లు, జిమ్ సెంటర్లకు వెళ్లి నిర్వాహకులకు, వినియోగదారులకు జీఎస్టీ 2.0 లో భాగంగా సవరించిన జిఎస్టి పన్నుల విధానం ను వివరించారు. పొన్నూరు మండలం సీతారాంపురం సచివాలయంలో, తెనాలి కొత్తపేటలోని వీవర్స్ సొసైటీలో జిఎస్టి 2.0 సంస్కరణల తగ్గిన పన్నులు, వస్తువుల ధరల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెనాలిలో చేనేత జౌలి శాఖ ఆధ్వర్యంలో చేనేత వస్త్ర ప్రదర్శనను ఏర్పాటు చేసి వస్త్రాలపై తగ్గిన ధరల గురించి ప్రజలకు అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు.

# ఆటో డ్రైవర్లకు మేలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

## – టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ పథకాల్లో లేకపోయినప్పటికీ ఆటో డ్రైవర్ల ఆదుకోవాలనే ఆశయంతో అర్హులైన వారికి 15 వేల రూపాయలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల మేరకు సూపర్ సిక్స్ లో భాగమైన తల్లికి వందనం, రైతులకి 20,000, ఉచిత గ్యాస్ సిలిండర్లు, శ్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం ,ఇప్పటికే అమలు చేశారు. అయితే ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు ఇచ్చే పథకం సూపర్ సిక్స్ లో లేనప్పటికీ ఆటో డ్రైవర్ల ఆర్థిక పరిస్థితిని గమనించి వారికి ఆటో డ్రైవర్ సేవలో పదకం ద్వారా అర్హులైన వారికి 15 వేల రూపాయలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు దక్కుతుందన్నారు. ఇప్పటికే పేదవాడి ఆకలి తీరుస్తూ అన్నా క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయన్నారు. వాటిని అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తున్నారని వెల్లడించారు. అయితే ఉచిత బస్సు పథకం ద్వారా తాము నష్టపోతామని ఆటో డ్రైవర్లు ప్రభుత్వానికి విన్నవించుకోగా వారి కోసం ప్రతి ఏడాది 15 వేల రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఇచ్చిన మాటనే కాకుండా పరిస్థితులను అర్థం చేసుకుని ప్రజల బాగోగులను ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారం అయినప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనే ధ్యేయంతో ఈ పథకం అమలు చేస్తున్నారని చెప్పారు. ఇటువంటి మంచి ప్రభుత్వాన్ని తాను ఎప్పుడూ చూడలేదన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

## – మాల మహానాడు ఆధ్వర్యంలో పగిడిపల్లిని సన్మానించిన వైనం



**మాచర్ల మేజర్ న్యూస్ :** విజయపురిసౌత్లోని మాతాసరోవర్ లో ఆదివారం మాల మహానాడు ఆధ్వర్యంలో స్థానిక మాల మహానాడు ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి విజయ్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. గత ఆదివారం హైదరాబాద్ బిర్లామందిర్లో పగిడిపల్లి విజయ్ కు శ్రీ కళావేదిక వారు జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మాల మహానాడు మాచర్ల నియోజకవర్గ ఉద్యోగస్తుల సంఘం అధ్యక్షులు చింతమళ్ల శ్రీనివాసరావు , స్థానిక మాల మహానాడు పెద్దల ఆధ్వర్యంలో విజయ్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ సోదరుడు, యువ నాయకులు పగిడిపల్లి విజయ్ జాతీయ స్థాయిలో ప్రతిభా పుస్కారం అందుకోవడం హర్షణీయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. సన్మానించిన వారిలో స్థానిక మాల మహానాడు పెద్ద చింతమళ్ళ యాకోబు, వైస్ ప్రెసిడెంట్ చింతమల్ల చెన్నయ్య, వెంకట నారాయణ , వేముల ఏడుకొండలు, గొర్రెముచ్చు ఆంజనేయులు, వెంకటేశ్వర్ల, కోశాధికారి రుద్రపాటి ధనుంజయ్, సెక్రటరీ జెక్కి ప్రేమ్ సాగర్, సాతులూరి హరీష్ బాబు, అందె రాంబాబు పలువురున్నారు.

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ

## – జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక,ఆస్తి తగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 122 ఫిర్యాదులు అందాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషి చేయాలని ఎస్పీ సూచించారు. నరసరావుపేట టౌన్ లోని వంశీ హైట్స్ అపార్ట్మెంట్ ను మూడవత నాగేశ్వరరావు నాయక్ అమ్ముతాను అనగా ఫిర్యాదు అయిన పంగులూరి ప్రదీప్ అడ్వాన్స్ కింద ది. 16.11.2024 వ తేదీన ఫోన్పే ద్వారా 50,000/- పంపినట్లు, అయితే ఫిర్యాది అయిన పంగులూరి ప్రదీప్ ఐదవ ఫ్లవర్ కనుక డివియేషన్ పెనాల్టీలు ఎక్కువగా ఉంటాయి కావున మూడవ ఫ్లవర్ లో ఫ్లాట్ కొనుగోలు చేసినట్లు ఫిర్యాదు ఇచ్చిన అడ్వాన్స్ 50వేల రూపాయలు ఇవ్వమనగా మూడవత నాగేశ్వరరావు నాయక్ మొదట ఇస్తాను అని ప్రస్తుతం నేను ఇవ్వను మీకు దిక్కున చోట చెప్పుకో అంటూ ఇబ్బంది పెడుతున్నందుకు గాను న్యాయం చేయవలసిందిగా ఫిర్యాది ఎస్పీ ని కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది చిలకలూరిపేట పట్టణానికి చెందిన ఝాన్సీ రాణి(ఫిర్యాది) భర్త అయిన ఆది బాబు 2020వ సంవత్సరంలో కరోనా కారణంగా చనిపోయినట్లు, గతంలో చిలకలూరిపేట టౌన్ చాకలి కాలనీ వద్ద పురుషోత్తమ పట్టణ గ్రామ సర్వే నెంబరు 7/1 లో 6 సెంట్లు స్థలము కొయ్యలగుంట కోటి వీరయ్య వద్ద కొనుగోలు చేసి ఫిర్యాది పేరుమీద ది. 02/07/1984 రిజిస్టర్ విక్రయపత్రం పొందినట్లు, ఫిర్యాది భర్త మరణానంతరం ఫిర్యాది కి ఆరోగ్య సరిగా లేనందున ఆ స్థలం వద్దకు వెళ్లినట్లు, సుమారు రెండు నెలల క్రితం వెళ్లి చూడగా ఎటువంటి హక్కు స్వాధీనం లేకుండా ఆక్రమించి బాణావత్ కోటి నాయక్ బాణావత్ కోటేశ్వరరావు నాయక్ నిదానం పాటి శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడి నిర్మించి, బోర్డు పెట్టినట్లు ఇది ఏమని వారిని ఫిర్యాదు మరియు కొంతమంది పెద్ద మనుషులు వెళ్లి అడగగా బాణావత్ కోటి నాయక్ మరియు అతని బంధువు సరియైన సమాధానం చెప్పకుండా కుల దూషణ కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు ఎస్పీ ని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామానికి చెందిన సూరాబత్తుల రామారావు అను అతను నరసరావుపేట కు చెందిన పాతూరి సుబ్బారావు వద్ద ప్రైవేట్ చిట్టి 5,00,000/- రూపాయలు 25 నెలల పాటు వేసినట్లు, ఆగస్టు 2023 సమయం లోనే చిట్టి సమయం పూర్తి అయినట్లు, ఫిర్యాదు చివరి చీటీ తీసుకున్నట్లు, చీటీ అయిపోయి రెండు సంవత్సరాలు అయినా కూడా చీటీ తాలూకా డబ్బులు ఇవ్వనందుకు గాను మధ్యలో ఇద్దరు మనుషులను పంపించి అడిగించగా అదిగో ఇదిగో ఇస్తానని కాలయాపన చేస్తుండటంతో ఫిర్యాది బాలయ్య నగర్ లోని వారి పాఠశాల వద్దకు వెళ్లి డబ్బులు అడగగా వారు ఫిర్యాదు డబ్బులు ఇవ్వకపోగా ఫిర్యాదు మీదకు వచ్చి దుర్భాషలాడినట్లు, చేతనంది చేసుకో అంటూ రెండవసారి నా వద్దకు వచ్చి డబ్బులు అని అడిగితే నీ సంగతి తేలుస్తాను అని బెదిరించినందుకు గాను చట్ట ప్రకారం చర్యలు తీసుకొనవలసిందిగా ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు. ఈ పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నందు ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ పరిపాలన సంతోష్, క్రైమ్ అదనపు ఎస్పి లక్ష్మీపతి పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచానికే ఆదర్శం,.... అభిప్రాయాలు, అనుభవాలు పంచుకున్న బ్రెజిల్ బృందం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం విజయవంతం అయ్యే ప్రక్రియలో ప్రభుత్వ అంకితభావం, శాస్త్రీయ ప్రమాణాలు, రైతు సాధికార సంస్థ వంటి ప్రత్యేక సంస్థల ఏర్పాటు, దశాబ్దాలుగా కొనసాగుతున్న స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యం ద్వారా వచ్చిన మహిళా సాధికారత అని వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బుడితి రాజశేఖర్ తెలిపారు. రాబోయే నాలుగేళ్లలో రాష్ట్రంలో 40 శాతం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం విస్తరించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. బ్రెజిల్ ప్రతినిధులతో సోమవారం గుంటూరులోని ఒక ప్రైవేట్ హోటల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గత రెండు రోజులుగా తూర్పు గోదావరి జిల్లాలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన బ్రెజిల్, యూఏఈ, శ్రీలంక దేశాలకు చెందిన 30 మంది ప్రతినిధులు తమ అనుభవాలు, పరిశీలించిన అంశాలను ఈ సమావేశంలో పంచుకున్నారు. ప్రకృతి వ్యవసాయంలో వస్తున్న సానుకూల మార్పు, ముఖ్యంగా మహిళలు పోషిస్తున్న క్రియాశీలక పాత్రను బృంద సభ్యులు ప్రత్యేకంగా ప్రశంసించారు. రాజశేఖర్ మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీ సీఎం ఎఫ్) విధానం పాత పద్ధతులకు తిరిగి వెళ్లడం కాదని, నిరంతరం అభివృద్ధి చెందుతూ రసాయన వ్యవసాయానికి సవాల్ గా మారిన శాస్త్రీయ విధానమని పేర్కొన్నారు. సృజనాత్మకతతో కూడిన ప్రకృతి వ్యవసాయం స్థిరమైన, పునరుత్పత్తి చేయగల పరిష్కారాలను అందిస్తోంది" అని అన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయ ప్రోత్సాహం అత్యవసరమని, రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 40% భూభాగం ప్రకృతి వ్యవసాయం కిందకు తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నదని ఆయన తెలిపారు.రైతు సాధికార సంస్థ (ఆర్ వై ఎస్ ఎస్) ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ శ్రీ టి. విజయ్ కుమార్ మాట్లాడుతూ, "ఏపీ సీఎం ఎఫ్ సిబ్బందిని రైతుల అర్హతలకన్నా ఆచరణాత్మక అనుభవం ఆధారంగా ఎంపిక చేసిందని, దీని వలన రైతుల్లో నమ్మకం, భాగస్వామ్యం పెరిగిందని" అని పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయ అమలులో ప్రతి ఏటా ఎన్నో కొత్త విషయాలను నేర్చుకొంటున్నామని, పదేళ్ళ కాలంలో టెక్నాలజీ పరంగా ఎంతో అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్ డిల్లీ రావు మాట్లాడుతూ, ప్రభుత్వ మద్దతు, ప్రజా భాగస్వామ్యం, అంతర్జాతీయ పర్యటనలు సుస్థిర వ్యవసాయం బలోపేతంలో కీలక అంశాలని స్పష్టం చేసారు. బ్రెజిల్ వ్యవసాయ అభివృద్ధి మంత్రిత్వ శాఖకు చెందిన వివియన్ లిబోరియో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వ్యవసాయంలో చేస్తున్న అగ్రోఎకాలజీ ప్రయత్నాలు బ్రెజిల్ లో కుటుంబ వ్యవసాయం, సహకార వ్యవస్థలు, రసాయన వినియోగం తగ్గించే చర్యలతో సమాన దిశలో సాగుతున్నాయని పేర్కొన్నారు. భారత్, బ్రెజిల్ దేశాల మధ్య వ్యవసాయ సహకారం ద్వారా వాతావరణ మార్పు ఆహార భద్రత వంటి గ్లోబల్ అంశాల పరిధిలో ఈ ప్రకృతి వ్యవసాయ విధానాన్ని విస్తరించే అవకాశముందని ఆమె తెలిపారు. "నౌ" పార్టనర్స్ వ్యవస్థాపకుడు వాల్టర్ లింక్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అమలులో రైతుల కృషిరైతు సాధికార సంస్థ, ఏపీ సీఎం ఎఫ్ అధికారుల అంకితభావాన్ని ప్రశంసించారు, బ్రెజిల్ కు చెందిణ మరో బృంద సభ్యులు జోయిస్ రెండురోజుల క్షేత్ర పర్యటనలో మట్టి ఆరోగ్యం, సూక్ష్మజీవ శాస్త్రం, బయో స్టిమ్యులెంట్లు, సంవత్సరం పొడవునా భూమి రక్షణ పంటలు, తొమ్మిది ప్రకృతి వ్యవసాయ సూత్రాల అనుసంధానంపై నేర్చుకున్న పాఠాలను వివరించారు. అలాగే మహిళా రైతులు, స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో కూడిన కమ్యూనిటీ ఆధారిత మోడల్ ను ప్రశంసించారు. సర్టిఫికేషన్, నీటి వినియోగం, వ్యర్థాల నిర్వహణ, డ్రోన్లు విషయంలో అందజేశారు.



# పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల ప్రదానం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొని పరిశుభ్రత, పారిశుధ్య కార్యక్రమాల్లో అద్భుత కృషి చేసిన వ్యక్తులు, సంస్థలను సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛతా ఎన్జీఓగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఎంపికైనందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు ప్రదానం చేశారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సంయుక్తంగా మాట్లాడుతూ పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని ప్రోత్సహిస్తూ హరితాంధ్రప్రదేశ్ లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 9 నెలల్లో జిల్లాలోని 527 గ్రామ పంచాయతీలు, 6 పట్టణ స్థానిక సంస్థలు (యూ ఎల్ బి ), 2 నగర పంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాలు అమలు చేశామన్నారు.

డోర్-టు-డోర్ వేస్ట్ కలెక్షన్: యూ ఎల్ బి లో 93% ఇంటింటి చెత్త సేకరణ, 42% వేస్ట్ సెగ్రిగేషన్ జరుగుతోంది. రాబోయే రోజుల్లో 100% ఇంటింటి సేకరణ, సెగ్రిగేషన్ లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు గ్రామ పంచాయతీల్లో: 50% డోర్-టు-డోర్ వేస్ట్ కలెక్షన్, 20% సోర్స్ వద్ద సెగ్రిగేషన్ జరుగుతోంది. 50% గ్రామాలు ఓ డి ఎఫ్ం గుర్తింపు పొందాయని అన్నారు. స్వచ్ఛ నగరాలు, మండలాలు, గ్రామ పంచాయతీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, కార్యాలయాలు, రైతు బజార్లు, బస్ స్టేషన్లు, పరిశ్రమలు వంటి 17 కేటగిరీల్లో అవార్డులు ప్రదానం చేసినట్లు చెప్పారు. ఈ అవార్డులు ఘన, ద్రవ వ్యర్థ నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం వంటి సుస్థిర పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తూ ఎంపిక చేసినట్లు వివరించారు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్వచ్ఛతా ఎన్జీఓగా ఎంపికైన దళిత బహుజన రిసోర్స్ సెంటర్కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలకు అవార్డులు అందజేశారు. ఈ అవార్డులు కేవలం పోటీ కాదని, పరిశుభ్రత, పారిశుద్ధ్యం పట్ల




నిబద్ధతను ప్రతిబింబించే ప్రజా ఉద్యమమని అన్నారు. స్వచ్ఛ పల్నాడును సాకారం చేయాలని, ఈ ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల ద్వారా పరిశుభ్రతను ప్రోత్సహిస్తుండగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రవేశపెట్టి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ అవార్డులు ఘన, ద్రవ వ్యర్థ నిర్వహణ, బహిరంగ ప్రదేశాల శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, ఆర్ ఆర్ ఆర్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రదానం చేయడం జరిగిందని వివరించారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో సిరప్ , మెప్మా , విద్యా సంస్థలు, ఆంగన్వాడీలు, ఆసుపత్రులు, పర్యాటక ప్రదేశాలను భాగస్వాములను చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమం ద్వారా పల్నాడు జిల్లాను పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలని అందరూ సంకల్పించారు.

# ప్రజాసేవలో రోజుకు 16 గంటలు అంకితం

## – ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఎన్నికలు ముగిసిన తర్వాత ఎయిర్ కండిషనర్ గదుల్లో కూర్చొని కుంభకోణాలు చేస్తూ, కోట్లు సంపాదించే నాయకుల మధ్య, ప్రజలతో మమేకమై 16 గంటల పాటు సేవలో మునిగి పోతూ ప్రజాసమస్యల పరిష్కారానికి అడుగుమానడుగునా పోరాడే నిజమైన సేవకుడు ఎవరన్నా ఉన్నారు అంటే అది నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మాత్రమే తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన, ఎన్నికల రోజు నుంచే ప్రజా సేవకు అంకితమై, సమాజంలో అరుదైన ఉదాహరణగా నిలుస్తున్నారు.

సోమవారం నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించిన ఎమ్మెల్యే అరవింద బాబు, నియోజకవర్గ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. సాధారణంగా సోమవారాలు జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయాల వద్ద ప్రజా దరా?స్తుల వేదికలు జరగటం సర్వసాధారణం. కానీ, దానికి భిన్నంగా తన పార్టీ కార్యాలయంలోనే ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుల సమస్యలు, మహిళల హక్కులు, యువత ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అనేక అంశాలపై అర్జీలు వచ్చాయి ప్రజల సమస్యలు మా పార్టీ కార్యాలయంలోనే పరిష్కరించాలని నిర్ణయించుకున్నాము. ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ప్రజలతో మమేకమై, వారి బాధలు తీర్చడమే మా లక్ష్యం. ఈ రోజు స్వీకరించిన అర్జీలకు ఒక వారంలోపు పరిష్కారం కల్పిస్తాం అని ఎమ్మెల్యే అరవింద్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు ఆయన సేవాభావాన్ని మెచ్చుకుని అభినందాలు తెలిపారు. ఒక రైతు, ఎమ్మెల్యే మాకు దేవుడిలా కనిపిస్తున్నారు. మా సమస్యలు విని, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తున్నారు, అని అన్నారు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ఈ రకమైన ప్రజా సమీక్షలను రోజువారీ ప్రక్రియగా మార్చారు. గెలిచిన రోజు నుంచే ఆయన 16 గంటల పాటు ప్రజా సేవలో నిమగ్నమవుతున్నారు. ఇటీవలే అక్టోబర్ 4న నరసరావు పేటలో ఆటో డ్రైవర్ల సంక్షేమ పథకాన్ని ప్రారంభించి, వారి జీవితాల్లో మార్పు తీసుకువచ్చారు. ఈ పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆరోగ్య బీమా, ఆర్థిక సహాయం, వాహన నిర్వహణ సహకారాలు అందిస్తున్నారు. సామాన్యుల కారు ఆటో డ్రైవర్లు మా సమాజంలో రక్షకులు. వారి సేవలకు మా ప్రభుత్వం ఎలాంటి సహకారం అందించాలి, అని ఆయన పథక ప్రారంభ సమయంలో చెప్పారు నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో ఆయన చేస్తున్న కృషి, ప్రజల మధ్య మంచి సందేశాన్ని పంచుతోంది. అంత్యజాతి, బలహీనుల సంక్షేమం మా ప్రాధాన్యత, అని తెలియ జేస్తున్నారు.

# ఘనంగా టీడీపీ నాయకులు అశోక్ జన్మదిన వేడుకలు



**తెనాలి, మేజర్ న్యూస్ :**

పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వసంతం అశోక వర్ధన జన్మదిన వేడుకలు స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ అశోక్ పార్టీకి అంకితభావంతో పని చేసే వాడని ఆలపాటి రాజేంద్రప్రసాద్ అనుచరునిగా ఎప్పటికప్పుడు పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అటువంటి కార్యకర్తలు పార్టీకి ఎంతో అవసరం అని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మరిత కృషి చేసేట్టు ఆ భగవంతుడు తనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. కార్యక్రమంలో జొన్నాదుల మహేష్, టౌన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ సుభాని, ప్రధాన కార్యదర్శి నాగూర్, మొహిద్దీన్, నాసర్, మున్నా, మల్లవరపు విజయ్, శివ, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, అత్తోట శరత్, ముళ్ళపూడి వెంకట్, ఫణిదపు దుర్గ, జిలానీ, జాస్తి బుజ్జీ తదితరులు పాల్గొన్నారు.

# తెనాలి పట్టణ మాస్టర్ ప్లాన్ పై అసంతృప్తి

## – క్షేత్రస్థాయి పరిశీలన జరపాలన్న ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

తెనాలి పట్టణ మాస్టర్ ప్లాన్ అవగాహన సదస్సు ఊసూరుమనిపించింది. సామాజికంగా, రాజకీయంగా, సాహిత్య, కళా రంగాల్లో ఘన చరిత్ర కల్గిన తెనాలి, పట్టణ అభివృద్ధి ఆ స్థాయిలో లేదన్న విమర్శలు వినిపించాయి. 2047లో తెనాలి ఏలా ఉండబోతుందనే విషయాన్ని ఆర్వీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సంస్థ ప్రతినిధులు తెలియజేయకుండా ప్రస్తుతం ఇక్కడ ఉన్న వనరులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చెప్పారు. దీంతో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో పాటు పట్టణంలోని వివిద వర్గాల ప్రముఖులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఆర్డీఏ ఆధ్వర్యంలో ఆర్వీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ సహకారంతో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో తెనాలి పట్టణ మాస్టర్ ప్లాన్ తయారుపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. సమావేశం ప్రారంభం కాగానే ఆర్వీ సంస్థ ప్రతినిధులు తెనాలి పట్టణంకు సంబంధించిన వివరాలు, నైసర్గిక స్వరూపం, అందుబాటులో ఉన్న వనరులను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా తెలియజేయటం ప్రారంభించారు. ఇలా జరుగుతుండగా 2047లో తెనాలి పట్టణంలో చేపట్టనున్న ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్డుల వివరాలు, ఇతర నూతన వసతులను తెలియజేయాలని పలువురు కోరారు. సంస్థ ప్రతినిధులు తాము ఏలాంటి ప్రతిపాదనలు సిద్దం చేయలేదని చెప్పటంతో అందరు నిరాశ చెందారు. కొద్ది సమయం తర్వాత పవర్ పాయింట్ ప్రజంటేషన్‌ను అర్ధంతరంగా ముగించారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెనాలి పట్టణానికి ఘన చరిత్ర ఉందని తెలిపారు. 2006లో తెనాలి ఏలా ఉందో 2019లో కూడ అలానే ఉందన్నారు. ప్రస్తుతం మీరు తెలియజేసిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ కూడ యాథవిధిగా ఉందన్నారు. ఎటువంటి కొత్తదనం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ముందు సంస్థ ప్రతినిధులు క్షేత్రస్థాయి కి వెళ్ళి పరిశీలించి అక్కడ ఏలాంటి అభివృద్ధి చేయాలో ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పట్టణంలోని మురుగంతా మూడు ప్రధాన కాల్వల్లో కలపటం వల్ల కలుషితం అవుతున్నాయని, వాటిని వేరుచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే మూడు ప్రధాన కాల్వలను టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని సూచించారు. ఔటర్, ఇన్నర్ రింగ్ రోడ్డుల ప్రతిపాదనలు వంకర టింకరగా ఉన్నాయని, వాటిని సరిచేయాలన్నారు. నీటి పారుదల, వ్యవసాయం, పారిశుధ్యం అంశాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. లోపాలు లేకుండా ప్రజల భవిష్యత్ అవసారాలకు తగినట్లు మాస్టర్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. అనంతరం ప్రజాభిప్రాయం సేకరించకుండా అర్ధాంతరంగా సమావేశాన్ని ముగించారు. సమావేశంలో మున్సిపల్ ఆర్డీ మధు కుమార్, చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ జాగరపు రామ అప్పల నాయుడు, ఏసీపీ శివన్నారాయణ, ఆర్వీ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా బైక్ దొంగ అరెస్ట్

## – 50 బైకులు స్వాధీనం



**గుంటూరు జిల్లా క్రైమ్ మేజర్ న్యూస్ :**

గుంటూరు కొత్తపేట పోలీసులు అంతర్ జిల్లా బైక్ దొంగను అరెస్ట్ చేసి సుమారు 25 లక్షల విలువైన 50 బైకులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ విషయం గురువారం గుంటూరు పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన మీడియా సమావేశంలో గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. నిందితుడు బొప్పూరి మల్లికార్జున రావు పల్నాడు జిల్లా గురజాల మండలం నివాసి. పాత బైకులను గుర్తించి.. తాళాలను మార్చి దొంగతనం చేసి వాటిని స్థానిక మెకానిక్ మరియు బేల్దారు మేస్త్రులకు అమ్ముతుంటాడు. మొత్తం 50 బైకుల్లో 37 యజమానుల చిరునామాలు గుర్తించబడ్డాయి, 13 ఇంకా వెతకబడతాయి. గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా 14 బైకులు చోరీ చేయటం విశేషం. అలాగే అరండల్ పేట స్టేషన్ పరిధిలో 8, పాత గుంటూరు 4, లాలాపేట 4, పిడుగురాళ్ల, మాచర్ల ప్రాంతంలో కూడా బైకులు చోరీకి పాల్పడ్డాడు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... గుంటూరు జిల్లాలో బైక్ దొంగతనాలను ఉపేక్షించము. పాత నేరస్తులపై నిరంతర నిఘా ఉంటూ, ఎవరైనా నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటాం అన్నారు. కేసు చేపించిన ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, ఎస్సై రమేష్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# ఓబన్న ప్రాణత్యాగం.. నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## – వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త డాక్టర్. గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి





**సత్తెనపల్లి రూరల్,మేజర్ న్యూస్ :**

బ్రిటిష్ కాలంలోని అప్పటి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలను సంఘటితం చేసి, సమర్ధవంతంగా పోరాడి యుక్త వయసులోనే వీరమరణం పొందిన వడ్డే ఓపన్న ప్రాణత్యాగం స్ఫూర్తిదాయకమని వైఎస్ఆర్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు సోమవారం ఓబన్న జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముందుగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓబన్న తన సామాజిక వర్గానికి, ప్రజలకు చూపిన పోరాట పటిమను వివరించారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సహారా మౌలాలి, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాసరావు, వడ్డెర సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కందుల నాగేశ్వరరావు, పట్టణ వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు వరప్రసాదరావు వడ్డెర సంక్షేమ సంఘం పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు వేముల శ్రీదేవి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజాప్రతినిధులు నాయకులు వడ్డె రాజులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి



**మాచర్ల మేజర్ న్యూస్ :** అర్హులైన ప్రతి పేదవానికి నివేశ స్థలంతోపాటు ఇంటి నిర్మాణాలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, ఎంసిపిఐయు నాయకులు మిద్దెపోగు బాబురావు, మాచవరపు నాగేశ్వరరావు, కోమటి శివయ్య ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ బి కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ముందుగా సిపిఐ కార్యాల యం నుండి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకులెందరు మారినా పేదల స్థితిగతులు మారటం లేదన్నారు. గృహ నిర్మాణాలకు యోగ్యంగా ఉండే భూములను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో పేదలకు ఇచ్చిన నివేశస్థలాలు ఉపయోగకరంగా లేవన్నారు. కేవలం నాయకుల జేబులు నింపుకోవడం కోసమే కాలనీలో ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు చొప్పున ఇంటి స్థలాలను ఇవ్వాలన్నారు. అదేవిధంగా టిడ్కో ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 450 అర్జీలను తహసిల్దార్ కు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కందుకూరి కిరణ్, వడ్లమాను కోటేశ్వరమ్మ, మేరమ్మ, శాంతమ్మ, రామాంజి, కోటేశ్వరరావు, కృపమ్మ, చిన్న యేసు, చంద్రమ్మ, నాగయ్య, భాగ్యమ్మ, సుగుణ, చంద్రకళ, ప్రభావతి, గాలయ్య, సీత, నేలమయ్య పాల్గొన్నారు.

## ఉత్తమ పంచాయతీగా ఎంపికైన దుగ్గిరాల గ్రామం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : స్వచ్ఛతః హి సేవ కార్యక్రమం నందు ఉత్తమ పంచాయతీగా దుగ్గిరాల గ్రామం ను ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ చే అవార్డును సోమవారం గ్రామ సర్పంచ్ బి.ఖుషి భాయ్ అందుకున్నారు. ఉత్తమ గ్రీన్ అంబాసిడర్ గా పోకూరి రూప అవార్డును అందుకున్నారు ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ గ్రీన్ అంబాసిడర్ గా ఎంపికైన గ్రామ సర్పంచి ఖుషిభాయ్ రూపను పలువురు అభినందించారు.

## చోరీ సొత్తు స్వాధీనం

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**

మహిళ మెడలో గొలుసు చోరీ చేసిన సంఘటన అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన సంఘటన వివరాలు. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 3న భాగ్యమ్మ గుంటూరు మార్కెట్ నుండి ఆటోలో ఆర్ సి సెంటర్ వద్ద దిగి తన బంధువైన కొడితే దత్తు నాయక్ ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా గుర్తు తెలియని వ్యక్తి వెనుక నుండి వచ్చి ఆమె మెడలోని నాలుగు సవర్ల బంగారు రెండు పేటల గొలుసును లాక్కొని పారిపోయాడని తెలిపారు. భాగ్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆదివారం సాయంత్రం అరండల పేట సిఐ కె ఆరోగ్య రాజు, ఎస్సై కృష్ణ బాబు సిబ్బందితో అరెస్టు చేసి అతని వద్ద ఉన్న సొత్తును స్వాధీనం చేసుకొని కోర్టుకు పంపినట్లు తెలిపారు. సదరు కేసులో ప్రతిభ కనబరిచిన సీఐ, ఎస్సై, కానిస్టేబుల్ డేవిడ్ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్,వెస్ట్ డిఎస్పి కె. అరవింద్ లు అభినందించారు.




జనం కోసమే

నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల బహుకరణ





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** స్వచ్ఛ ఆంధ్ర అవార్డుల జిల్లా స్థాయి బహుకరణ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా. బూర్ల రామాంజనేయులు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల లు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు 5 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు వచ్చాయన్నారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులకు ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు – 2025కు, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర (సస) కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం అవార్డులను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, %===% (తగ్గించటం, మళ్లీ ఉపయోగించడం, రీసైకిల్), సుస్థిర పద్ధతులలో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలలో అవార్డు గ్రహీతలు పని చేయడం జరిగిందన్నారు. అవార్డులను మొత్తం 17 కేటగిరీలలో ప్రభుత్వం ఇవ్వడం జరిగిందని చెప్పారు. వివిధ రంగాల్లో అసాధారణ ప్రతిభను గుర్తించడానికి, అన్ని రంగాలలో ఉన్న వారి భాగస్వామ్యం పెంచుటకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో ఒక ఉద్యమం లాగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రమైన – హరితహితమైన గుంటూరు జిల్లాను (క్లీన్ గుంటూర్ గ్రీన్ గుంటూరు) ఆవిష్కృతం చేద్దామని పిలుపునిచ్చారు.

ప్రత్తిపాడు శాసన సభ్యులు డా. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్ర – ఆరోగ్య ఆంధ్రాలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం గొప్ప విషయం అన్నారు. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా 36 లక్షల మరుగుదొడ్లు నిర్మించిన ఘనత ముఖ్య మంత్రిది అన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించిన ఘనత కూడా ముఖ్యమంత్రిది అన్నారు. జీవన ప్రమాణాలు పెరగాలని గొప్ప ఆలోచన చేశారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రూ. 1.41 లక్షల కోట్లను ప్రధాన మంత్రి వ్యయం చేశారని వివరించారు.

డిప్యూటీ మేయర్ షేక్ సజీల మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవ గొప్ప సేవ అన్నారు. కోవిడ్ సమయంలో సైతం పారిశుధ్య కార్మికులు అందించిన సేవలు అపురూపమన్నారు.

అవార్డు అందుకున్న వారి వివరాలు ఈ విధంగా ఉన్నాయి

అవార్డులు – అవార్డుల విభాగాలు

రాష్ట్రస్థాయి అవార్డులు :

– స్వచ్ఛ మున్సిపాలిటీలలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డు ప్రత్యేక కేటగిరి)

– మంగళగిరి – తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఒక లక్ష నుండి మూడు లక్షల జనాభా కేటగిరి)

– స్వచ్ఛ గ్రామ సంఘం కేటగిరీలో పొన్నూరు మండలం ములుకుదురు గ్రామం

– స్వచ్ఛ అంగన్వాడి కేంద్రాలలో జొన్నలగడ్డ మెయిన్ అంగన్వాడి

– స్వచ్ఛ రైతు బజార్ కేటగిరీలో చుట్టుగుంట రైతు బజార్

జిల్లాస్థాయి బహుమతులు :

– స్వచ్ఛ మున్సిపాలిటీ విభాగంలో పొన్నూరు మున్సిపాలిటీ

– ఉత్తమ స్వచ్ఛత వారియర్స్ (పారిశుధ్య కార్మికులు)

– గుంటూరు నగరపాలక సంస్థకు చెందిన కల్లా సుమలత

–తెనాలి మున్సిపాలిటీకి చెందిన కత్తి దుర్గాప్రసాద్

– పొన్నూరు మున్సిపాలిటీకి చెందిన వడ్డాది శ్రీనివాసరావు

– మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ చెందిన టి శివకోటేశ్వరరావు, డి రాము

ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్స్ :

– చేబ్రోలు గ్రామపంచాయతీకి చెందిన నల్లపాటి రాఘవమ్మ

– నందివెలుగు గ్రామపంచాయతీ చెందిన కాబోటు సాల్మన్ రాజు

– వెంగళాయ పాలెం గ్రామపంచాయతీకి చెందిన చింతపల్లి జ్యోతి

– తుమ్మలపాలెం గ్రామపంచాయతీకి చెందిన ఉయ్యాల శివపార్వతి

– దుగ్గిరాల గ్రామపంచాయతీకి చెందిన పోకూరి రూప

**స్వచ్ఛత అంగన్వాడీలు :**

– మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆంజనేయ కాలనీ అంగన్వాడి కేంద్రం

– గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వెంకట్రావుపేట అంగన్వాకేంద్రం – మేడికొండూరుకు చెందిన మేడికొండూరు అంగన్వాడి కేంద్రం లితెనాలికి చెందిన కొలకలూరు అంగన్వాడి కేంద్రం

– ఉత్తమ స్వచ్ఛత ప్రభుత్వ కార్యాలయాలు

– పశ్చిమ గుంటూరులో ఏపీ సీపీడీసీఎల్ కార్యాలయం

– జిల్లా పరిషత్ గ్రామీణ నీటి సరఫరా విభాగం కార్యాలయం

– ఉత్తమ స్వచ్ఛత పరిశ్రమలు (భారీ/మధ్య తరహా)

– గుంటూరుకు చెందిన హిందుస్థాన్ కోకోకోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్

– ఉత్తమ స్వచ్ఛత పరిశ్రమలు (ఎం.ఎస్.ఎం.ఇ)

– గుంటూరుకు చెందిన ఎస్ ఎల్ జి కుమార్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్

– భారతి కన్స్యూమర్ కేర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్

**ఉత్తమ స్వచ్ఛ ఆసుపత్రులు :**

– మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల లాల్ బహుదూర్ నగర్ లో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్

– పొన్నూరు సామాజిక ఆరోగ్య కేంద్రం లివట్టిచెరుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

**స్వచ్ఛ పాఠశాలలు :**

– గుంటూరు పట్టణం ఆర్ నగర్ లో ఉన్న పీఎం సిహెచ్ స్కూల్

– ఏటి అగ్రహారం ల ఉన్న ఎస్.కె బిఎంఎం సిహెచ్ స్కూల్

– మంగళగిరి మండలం నూతక్కి లో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్

– ఎం పి ఎల్ హెచ్ స్కూల్, డబ్ల్యూ సి లితెనాలి మండలం నందివెలుగు జిల్లా పరిషత్ హై స్కూల్

**ఉత్తమ స్వచ్ఛ గ్రామ పంచాయతీలు :**

– చేబ్రోలు

– దుగ్గిరాల

– తుమ్మపాలెం (ప్రత్తిపాడు)

– నందివెలుగు (తెనాలి)



– పేరేచర్ల (మేడికొండూరు)

– ఉత్తమ స్వచ్ఛ స్లామ్ లెవెల్ ఫెడరేషన్

– సందిగుంట మహిళా స్లమ్ సమాఖ్య (గుంటూరు)

– అంబేద్కర్ కాలనీ మహిళ స్లమ్ సమాఖ్య (పొన్నూరు)

– సిద్ధి వినాయక నగర్ మహిళా స్లమ్ సమాఖ్య (పొన్నూరు)

– ఉత్తమ స్వచ్ఛ గ్రామ సంఘాలు

– చిన్న పాలెం (దుగ్గిరాల)

– వల్లభాపురం (కొల్లిపార)

– పొన్నెకల్లు (తాడికొండ)

– లేమల్లెపాడు (వట్టిచెరుకూరు)

– ఉత్తమ స్వచ్ఛ బస్ స్టేషన్



– గుంటూరు బస్ స్టేషన్

– ఉత్తమ స్వచ్ఛ ఎన్జీవో

– కమ్యూనిటీ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, ఎన్జీవోస్ కాలనీ, గుంటూరు

– జిల్లా అర్బన్ సమాఖ్య, మెప్మా, గుంటూరు నగర పాలక సంస్థ

**ఉత్తమ స్వచ్ఛ హాస్టల్:**

– సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం, ఎల్.ఎం. హెచ్ కాంపౌండ్, గుంటూరు

– ప్రభుత్వ బిసి బాలికల వసతి గృహం, గుంటూరు

– పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం, మైనారిటీ సంక్షేమం, ఆనందపేట, గుంటూరు

– ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం, గుంటూరు

– ఉత్తమ స్వచ్ఛ గురుకుల పాఠశాల

డా. బి. ఆర్. అంబేద్కర్ బాలుర గురుకులం, అడవి తక్కెళ్ళపాడు, గుంటూరు గ్రామీణ

, కార్యక్రమంలో ఏపి ఐడిసి అధ్యక్షులు డి. ప్రభాకర్, ఏపి లీడ్ క్యాప్ అధ్యక్షులు పిల్లి మాణిక్య రావు, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సభ్యులు ఆరుద్ర భూలక్ష్మి, గౌడ కార్పొరేషన్ సభ్యులు లక్ష్మీ శైలజ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజా వలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతి బసు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి. వి. నాగ సాయి కుమార్, వివిధ పార్టీల ప్రతినిధులు గాదె వెంకటేశ్వరరావు, చెరుకూరి తిరుపతి రావు, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, అవార్డు గ్రహీతలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎకానమి

APPSC, TGPSC గ్రూప్-1, 2 JL, DL

# వలస – నష్టాలు



త వారం తరువాయి....)

**లస – నష్టాలు (డిజడ్వాంటేజెస్ ఆఫ్ మైగ్రేషన్) :**

- శ్రామికులు వివిధ ప్రాంతాల నుండి పట్టణాలకు / నగరాలకు తరలిపోవడం వలన కొన్ని ప్రయోజనాలు ఉన్నప్పటికీ కొన్ని లోపాలు/ప్రతికూల ఫలితాలు కూడా ఉన్నాయి.
- **ప్రతికూల వాతావరణం :** కార్మికులు గ్రామాల నుండి పట్టణాలకు వలసపోవటం వలన, గ్రామీణ వాతావరణం పట్టణ వాతావరణానికి పూర్తి భిన్నంగా ఉంటుంది. అటువంటి భిన్న వాతావరణానికి అలవాటు పడలేక అనేక ఇబ్బందులు (క్రమశిక్షణ, భాష, ఆచార వ్యవహా రాలు, అలవాట్లు) ఎదుర్కొనవలసి ఉంటుంది.

ఉదా : దక్షిణ భారతదేశానికి, ఉత్తర భారత దేశానికి వాతావరణం పూర్తి భిన్నంగా ఉంటుంది.

- **ప్రతికూల పరిస్థితులు :** గ్రామీణ ప్రాంతాల్లో (కార్మికులు) శ్రామికులు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేస్తే, పట్టణాలు / నగరాలు / పరిశ్రమలలో కార్మికులు నిర్బంధంగా క్రమశిక్షణతో పనిచేయాలి. అంటే స్వేచ్ఛాయుత వాతావరంలో పని చేయాలి. అంటే నిబంధనలకు లోబడి అంటే పనిగంటలు అధికంగా, క్రమబద్ధంగా పనిచేయడం వలన వారిలో పని ఒత్తిడి, మానసిక ఒత్తిడి పెరుగుతుంది.
- **కార్మికుల సామర్థ్యం తగ్గుదల :** గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాలు / నగరాల్లో పరిశ్రమల్లో శ్రామికులు నిర్ణీత పరిమితులు, నిబంధనలకు లోబడి పని చేయవలసి ఉంటుంది. ఫలితంగా శ్రామికుల శారీరక మానసిక సామర్థ్యం పై ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది.
- **కార్మికుల సృజనాత్మకత శక్తి తగ్గుతుంది :** వలస కార్మికులు పారిశ్రామిక యాజమాన్యం ఆధీనంలో అదుపు ఆజ్ఞలలో వారి ఆదేశాల మేరకే పనిచేయాలి. అంతేగాని కార్మికుల ఆలోచన, అభిప్రాయాలకు తావుండదు. ఫలితంగా కార్మికుల ఆలోచన, సృజనాత్మకత శక్తి క్రమంగా తగ్గుతుంది.
- **యాజమాన్యం – కార్మికులకు మధ్య ఘర్షణ :** పారిశ్రామిక యాజమాన్యాలు అధిక లాభార్జనను ఆశించి, వలస కార్మికులకు తక్కువ వేతనాలు ఇస్తారు. ఈ అల్ప వేతనాలు కార్మికుల కనీస జీవితావసరాలకు సరిపోవు. ఫలితంగా యాజమాన్యాలకు కార్మికులకు మధ్య ఘర్షణ అంటే దర్నాలు, సమ్మెలు, లాకౌట్‌లు జరుగుతాయి.
- **కార్మిక సంఘాల వృద్ధి కుంటుపడటం :** వలస కార్మికులు వివిధ ప్రాంతాలకు, రాష్ట్రాలకు, దేశాలకు చెందినవారు కావటం వలన వారిమధ్య భాష, ఆచారాలు, అలవాట్లు, సంస్కృతులలో భేదాలు ఉండటం వలన వారిమధ్య అవగాహన లోపం ఏర్పడి వారి మధ్య ఏర్పడే కార్మిక సంఘాల వృద్ధి కుంటుపడుతుంది.
- **సాంకేతిక నైపుణ్యం తక్కువ :** కొంతమంది వలస కార్మికులు నేరుగా పారిశ్రామిక రంగంలోకి రావడం జరుగుతుంది. వారికి ఏ మాత్రం సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం లేకపోవటం వలన యంత్రాల నిర్వహణ సమర్ధవంతంగా లేక ఉత్పత్తి ఆశించిన స్థాయిలో ఉండదు.
- **శ్రామిక శక్తి వృధా అవుతుంది :** కొంతమంది వలస కార్మికులు గమ్యస్థానంలో ఎటువంటి ముందస్తు ఉపాది అవకాశాలు లేకుండా వస్తారు. వారు ఉద్యోగ అన్వేషణలో కొంతకాలం వృధా అవుతుంది.
- మరికొంతమంది వలసదారులు గ్రామాల నుండి పట్టణాలకు రావటం వలన వాతావరణం పడక తరచు అస్వస్తతకు గురికావటం, గమ్యస్థాన పరిస్థితులకు అలవాటు పడక తరచూ గ్రామాలకు వెళ్ళిరావటం వలన విలువైన కాలం వృధా కావటమే కాకుండా శ్రామిక శక్తి కూడా వృధా అవుతుంది.
- **సౌకర్యాల కొరత :** గ్రామాల నుండి పట్టణాలు/ నగరాలకు వలస రావటం వలన నగరీకరణ జరిగినప్పటికీ అక్కడ కనీస మౌలిక సదుపాయాలు కొరత, గృహ సంబంధ సమస్యలు మంచినీటి కొరత, మురికివాడలు, ముఖ్యంగా ప్రాథమిక అవసరాలు అనగా విద్య, వైద్యం, ఆరోగ్య సదుపాయాలు లేక ఇబ్బందులు గురి అవుతారు.
- **ఉమ్మడి కుటుంబం విచ్ఛిన్నం :** వలసలలో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుండి ఉంటాయి. దీనివలన గ్రామాలలోని ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయి.
- వలసల వలన సంస్కృతి వ్యాప్తి చెందటమే కాకుండా నశిస్తుంది కూడా.
- వలసల వలన సాంస్కృతిక విచ్ఛిన్నం, విభేదాలు ఏర్పడి జాతి, మతపరమైన యుద్ధాలు కూడా జరుగుతాయి.
- వలసలు ఎక్కువ గ్రామీణ ప్రాంతాల నుండి ఉంటాయి. తద్వారా గ్రామాలలోని చిన్న, కుటీర, లఘు పరిశ్రమలు కుంటుపడతాయి.
- వలసలు జాతీయంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఉంటాయి. ఒక దేశాభివృద్ధిలో అంతర్గత వలస కంటే అంతర్జాతీయ వలసవలన ప్రతికూల ప్రభావం ఏర్పడుతుంది.

**నమూనా ప్రశ్నలు**

1. వలస గురించి ఈ క్రింది వాటిలో సరైనది ఏది?
   ఎ. వలస అనేది సాధారణంగా మానవులలో తమ జీవనోపాధి కోసం జరిగే గమనం
   బి. వలస అనేది ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయపరమైన అంశం.
   సి. వలస అనేది మానవులు, జంతువులు, పక్షులు, చేపలు మొదలగు వాటి గమనం.
   డి. పైవన్నీ
2. మైగ్రేషన్ అనేది ఆంగ్లపదం. మైగ్రేషన్ అనేది ఏ భాషా పదం నుండి ఉద్భవించినది?
   ఎ. గ్రీకు బి. లాటిన్
   సి. ఫ్రెంచ్ డి. రష్యన్
3. ఒక భౌగోళిక యూనిట్‌కు మరొక భౌగోళిక యూనిట్‌కు మధ్య జరిగే కదలికను వలస అని నిర్వచించినది ఎవరు?
   ఎ. డోనాల్డ్ బోగ్ బి. యుఎన్‌ఓ నిపుణులు
   సి. ఎ & బి డి. ఏదీకాదు
4. ప్రజల నివాస మార్పు దేశ భౌగోళిక సరిహద్దు లోపల జరిగితే దానిని ఏమంటారు?
   ఎ. అంతర్గత వలస బి. ప్రదేశపు వలస
   సి. ప్రాంతీయ వలస డి. ఏదీకాదు
5. గ్రామీణం నుండి పట్టణానికి జరిగే వలసను అభివృద్ధి చేసినది ఎవరు?
   ఎ. హారిస్ బి. టోడారో
   సి. ఎ & బి డి. ఏదీకాదు
6. పట్టణం నుండి పట్టణానికి జరిగే వలసను ఏమంటారు?
   ఎ. సేమ్ మైగ్రేషన్ బి. స్టెప్ మైగ్రేషన్
   సి. లో మైగ్రేషన్ డి. హై మైగ్రేషన్
7. గ్రామాల నుండి పట్టణాలకు శాశ్వతంగా వలస వెళ్తే దానిని ఏ వలస అంటారు?
   ఎ. ట్రాన్స్‌లొకేటరీ వలస బి. సోపాన వలస
   సి. చక్రీయ వలస డి. పైవన్నీ
8. భారతీయ ఉన్నత విద్యావంతులు యుఎస్ఏ, యుకె, కెనడా, ఆస్ట్రేలియా వెళ్ళే వారిని ఏమంటారు?
   ఎ. ఇమిగ్రెంట్స్ బి. ఎమిగ్రెంట్స్
   సి. నికర వలస డి. పైవన్నీ
9. అంతర వలస మొట్టమొదట ఎప్పుడు ఉపయోగించబడినది?
   ఎ. 1942 బి. 1943
   సి. 1952 డి. 1953
10. కరువులు, కాటకాలు, వరదలు, భూకంపాలు మొ॥ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ఏర్పడే వలసను ఏమంటారు?
    ఎ. శృంఖ వలస బి. మేధావుల వలస
    సి. శరణార్ధవలస డి. దుర్భిక్షపు వలస
11. జనాభాలో సాంస్కృతిక వ్యాపనం, సాంఘిక సమగ్రతకు తోడ్పడే సాధనమే వలస అని నిర్వచించినది ఎవరు?
    ఎ. ఆడమ్ స్మిత్
    బి. యుఎన్‌ఓ నిపుణులు సి. డోనాల్డ్ బోగ్
    డి. మార్షల్
12. ప్రజల నివాస మార్పు దేశ భౌగోళిక సరిహద్దులు దాటితే దానిని ఏమంటారు?
    ఎ. అంతర్గత వలస బి.అంతర్జాతీయ వలస
    సి. శృంఖవలస డి. సోపాన వలస
13. పట్టణం నుండి గ్రామీణానికి జరిగే వలసను ఏమంటారు?
    ఎ. పుష్ బాక్ బి. రివర్స్ మైగ్రేషన్
    సి. ఎ & బి డి. ఏదీకాదు
14. తమ గ్రామ ఆధారాన్ని వదులుకోకుండా ఒకే పట్టణానికి అనేకసార్లు వలస వెళ్తే దానిని ఏమంటారు?
    ఎ. చక్రీయ వలస బి. ట్రాన్స్‌లొకేటరీ వలస
    సి. దుర్భిక్షవలస డి. ఏదీకాదు
15. చిన్నచిన్న నివాస ప్రాంతాలనుండి పెద్ద నివాస ప్రాంతాలకు గమనం చెందటాన్ని ఏమంటారు?
    ఎ. శృంఖ వలస బి. సోపాన వలస
    సి. ఎ & బి డి. దశవలస
16. ఒక కుటుంబం నుండి మొదట ఒక వ్యక్తి వలస వెళ్ళి స్థిరపడిన తరువాత క్రమక్రమంగా మొత్తం కుటుంబం వెళ్ళటాన్ని ఏ వలస అంటారు?
    ఎ. దశవలస బి. శృంఖవలస
    సి. మేధావులవలస డి. ఎ & బి
17. ఉన్నత విద్యావంతులు, అధిక నైపుణ్యత గలవారు వెనుకబడిన దేశాల నుండి అభివృద్ధి చెందిన దేశాలకు గమనం చేయడాన్ని ఏ వలస అంటారు?
    ఎ. మేధావుల వలస బి. బ్రెయిన్ డ్రైన్
    సి. దశ వలస డి. ఎ & బి
18. శరణార్ధి (రిఫ్యూజీ) అంటే
    ఎ. మతపర పరిస్థితులు, రాజకీయ పరిస్థితుల వలన ప్రదేశ గమనం
    బి. భయంతో గాని, జాతి, మతం, రాజకీయ కారణాలతో ఇతర దేశాలలోని వారు తమస్వప్రాంతానికి రావడం.
    సి. ఎ & బి.
    డి. ఏదీకాదు.
19. విదేశీ యాత్రికులు మన దేశంలోకి వచ్చే వలసలను ఏమంటారు?
    ఎ. ఎమిగ్రేషన్ బి. ఇమ్మిగ్రేషన్
    సి. ఇమ్మిగ్రెంట్స్ డి. బి & సి
20. వలస అనేది
    ఎ. ఆర్థిక అంశం బి. సామాజిక అంశం
    సి. సాంస్కృతిక అంశం
    డి. రాజకీయ అంశం ఇ. పైవన్నీ
21. అంతర్గత వలసను తెలుసుకొనుటకు క్రింది వానిలో వేటినిపరిగణనలోనికి తీసుకుంటారు?
    ఎ. పాస్‌పోర్ట్ బి. వీసా
    సి. జనాబా లెక్కలు డి. ఏదీకాదు
22. ఒక సంవత్సర కాలంలో ఒక ప్రాంతంలో 1000 మంది జనాభాకు ఎంతమంది వలస వచ్చిన వారిని తెలియజేసేది?
    ఎ. వలస రేటు
    బి. అంతర వలస రేటు
    సి. బాహ్య వలస రేటు
    డి. నికర వలస రేటు

**జవాబులు :**

1)డి, 2)బి, 3)బి, 4)ఎ, 5)సి, 6)బి, 7)ఎ, 8)బి, 9)ఎ, 10)డి, 11)సి, 12)బి, 13)సి, 14)ఎ, 15)బి, 16)బి, 17)డి, 18)సి, 19)డి 20) ఇ, 21)సి, 22)బి.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# బాధితుల కుటుంబాలకు న్యాయం చేయండి



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :**
అన్నవర్రు గ్రామంలో పిడుగుపాటుకు గురై మృతి చెందిన వ్యవసాయ కూలీల కుటుంబాలను ఆదుకోవాలని కుటుంబ సభ్యులతో కలసి సిపిఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆ కుటుంబాలు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, ప్రభుత్వం నుండి నుండి నిధులు రాగానే బాధితులకు అందజేయడం జరుగుతుందని తహసీల్దార్ హేనప్రియ తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు. దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, ముద్దున వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో వీరాపురం వివోఏ సుజాత మృతి



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**
పిడుగురాళ్ల మండలం వీరాపురం గ్రామంలో వివో ఏ గా పనిచేస్తున్న కొడవలూరి సుజాత (48) సోమవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. మృతురాలు గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తుంది. మృతురాలు పిడుగురాళ్ల రూరల్ మండల డ్వాక్రా సంఘాల వెలుగు కార్యాలయంలో వీరాపురం వివో ఏ గా గత 10 ఏళ్లు గా పనిచేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుజాత మరణ వార్త తెలియగానే పిడుగురాళ్ల మండలంలోని పలువురు సీసీలు, తోటి వివోఏ లు వీరాపురంలోని సుజాత మృతదేహాన్ని సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు.

# చదువుల సరస్వతి కి చెయ్యి ఇవ్వలేరా

- **తల్లి దండ్రులు నిరు పేదలు**
- **నా చెయ్యికి ఎవరైనా ఆసరా ఇవ్వరూ**
- **దాతలు చేయి కలిస్తే ఉన్న స్థాయికి వెళ్తా**
- **పుట్టుక తోనే చెయ్యి అలా వచ్చింది.**
- **వైద్యం కోసం ఎదురు చూస్తున్న బంగారు తల్లి ప్రవల్లిక**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం తోట్లపాలెం గ్రామానికి చెందిన నక్కా జాన్, విజయలక్ష్మి దంపతులు నిరుపేద వ్యయసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు. వీరికి సొంత వ్యవసాయ భూమి లేదు రెక్కలు ఆడితే కాని డొక్కాడని పరిస్థితి ఉంది. వీరికి ఇద్దరు ఆడ పిల్లలు పెద్ద అమ్మాయికి వివాహం చేసి అత్తవారింటికి పంపించారు చిన్న అమ్మాయి నక్కా ప్రవల్లిక (19 ) కి పుట్టుక తోనే ఎడమ చెయ్యి మొచేతివరకు మాత్రమే ఉంది.. ప్రస్తుతం చిట్టీ తల్లి ప్రవల్లిక చేబ్రోలు ఆర్.విఐటి కలాశాలలో ప్రభుత్వ స్కాలర్ షిప్ తో బీటెక్ సిఎస్సి విభాగంలో రెండో సంవత్సరం చదువుతోంది. ప్రవళికకు దివ్యాంగుల కోటాలో రూ. 7 వేలు పింఛన్ వస్తోంది ప్రస్తుతం వైద్య రంగం సాంకేతికంగా ఎంతో ఉన్నత సాధించింది ఏంతో ఎత్తుకు కూడా ఏదిగింది. ఎలాంటి వ్యాధినైనా, శస్త్ర చికిత్సలైనా అవలీలగా చేయగల వైద్యులు ఉన్నారు. తెగి పడి వేరు పడిన కాళ్ళు చేతులను కూడా రెండు మూడు గంటల సమయం ఆలస్యం అయినా సరే యధావిధిగా పనిచేసే విధంగా అతికిస్తున్నారు ఈ బంగారు తల్లి ప్రవల్లిక చేతి విషయంలోకూడా పేరున్న కార్పొరేట్ వైద్యులు ముందుకు వచ్చి ప్రవల్లిక చేతి కి సరిపోయే మహిళలు ఏవరైనా బ్రెయిన్ డెడ్ అయినా వారి చేతి ని ప్రవల్లికకు అతికించుటకు కల మార్గాలను లేదా మరేదైనా ఆధునిక వైద్య మార్గాలను పరిశీలించి చిట్టితల్లి ప్రవల్లికకు అందరిలా చేయి తీసుకు వస్తే ఆ బంగారుతల్లి ప్రవల్లికతో పాటు అతల్లి తండ్రుల అనందానికి అవధులు ఉండవు ప్రభుతంతోపాటు, రాష్ట్ర డిప్యూటీ సీఎం, పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాకు ఈ భాగ్యం కలిగించమని ఆ విద్యార్థిని వేడుకుంటోంది అంతేకాక ఎవరైనా దాతలు ముందుకు వస్తే రుణపడి ఉంటానని అంటోంది. అందరిలాగ నాకు చేయి వచ్చే లా వైద్య మార్గాలు ఉంటే చూడాలని వారిని ప్రవల్లిక వేడుకుంటుంది. ప్రవల్లికతో మాట్లాడాలనుకునే పాలకులు, వైద్యులు దాతలు 73966 70809 ఫోన్ నంబర్లో సంప్రదించవచ్చు ప్రవల్లిక ప్రస్తుతం బస్సు లలో కళాశాలకు నిలబడి వెలుతుంది ప్రభుత్వం వెంటనే స్పందించి ఉచితంగా మూడు చక్రాల స్కూటర్ అందించాల్సిన అవసరం కూడా ఉందని పలువురు సూచిస్తున్నారు.

# ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులుగా డాక్టర్ టి.సేవ కుమార్ ఎన్నిక



**గుంటూరు,విద్య మేజర్ న్యూస్ :** ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) గుంటూరు శాఖకు ఆదివారం స్థానిక జిఎంఏ హాల్లో నిర్వహించిన 2025-2026 కార్యవర్గం ఎన్నికలలో అధ్యక్షులుగా డాక్టర్ టి . సేవ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎం .శివప్రసాద్ ,కార్యదర్శిగా డాక్టర్ బి .సాయి కృష్ణ,సంయుక్త కార్యదర్శిగా చిలకా శ్రీనివాసరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మరో 25మంది ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ టి . సేవకుమార్ 2004లో ఐఎంఏ గుంటూరు శాఖలో సభ్యత్వం పొంది , శాఖలో అంచలంచలుగా క్రింది అన్నిపదవులు నిర్వహించి ఇప్పుడు అధ్యక్ష పదవి అందుకున్నారు. ఐఎంఏ కార్యక్రమాలలో క్రియాశీలకంగా ఉన్న డాక్టర్ టి. సేవకుమార్ ,గతంలోరాష్ట్ర వర్కింగ్ కమిటీలో, ఐఎంఏ వివిధ స్కీములలో పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా, జాతీయ కౌన్సిల్ మెంబర్ గా వ్యవహరిస్తున్నారు .గుంటూరు వైద్య కళాశాల నుండి ఎంబిబిఎస్ పట్టా పొందిన డాక్టర్ టి. సేవ కుమార్,1996లో బ్రాడీపేటలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్ హెచ్ ఓ) ను స్థాపించి నాటి నుండి నేటి వరకు ఉచిత వైద్య సలహాలు, అతి తక్కువ ఖర్చుకి అన్నిరకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు అందిస్తున్నారు .రాష్ట్రంలో జనరిక్ మందులపై ప్రజలలో శాస్త్రీయ అవగాహన కల్పించడంలోనూ, జనరిక్ ఫార్మసీల ఏర్పాటులోనూ కీలకపాత్ర పోషించారు.ప్రజల నిత్యావసర వస్తువులు, అన్నిరకాల ఆహార పదార్థాలు,అన్ని రకాల మందులపై జిఎస్టి జీరో లేదా నామమాత్రం గా ఉండాలని పోరాటాలు చేశారు, చేస్తున్నారు. అంతేగాక వైద్య, ఆరోగ్య అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు 12 సంవత్సరాల పాటు "హెల్త్ హెల్ప్ "మాసపత్రికను నిర్వహించారు. ఆ పత్రికను పోస్టల్ శాఖ మార్కెటింగ్ చేయడం విశేషం.

ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘంలో సభ్యుడైన డాక్టర్ టి. సేవకుమార్,వివిధ పత్రికల్లో వైద్య, ఆరోగ్య ,విద్య, రాజకీయ అంశాలపై అనేక వ్యాసాలు రాశారు. 2020 లో స్వయంగా ఎస్ హెచ్ ఓ ఏ పీ - టీవీ - యూట్యూబ్ ఛానల్ ను ప్రారంభించి ,వీడియోల ద్వారా వివిధ రంగాలలో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు విద్యాసంస్థలలో పాలకవర్గ సభ్యుడైన డాక్టర్ టి. సేవకుమార్ అధ్యక్షుడుగా ఆ పదవికి వన్నె తెస్తారని వైద్యులు ఆశిస్తున్నారు. అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ సేవకుమార్ ను ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గార్లపాటి నందకిషోర్, పూర్వ అధ్యక్షులు, డాక్టర్ ఎన్. కిషోర్, ఐ .ఎం .ఏ. సి.జి. పి రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ ఎం .ఫర్నికుమార్, ఎన్నికల నిర్వహణ అధికారి, డాక్టర్ చేబ్రోలు విశ్వేశ్వరరావు, ప్రస్తుత ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షులు, డాక్టర్ యార్లగడ్డ సుబ్బారాయుడు, ఉపాధ్యక్షులు ,డాక్టర్ డి. అమరలింగేశ్వర రావు తదితరులు అభినందించారు. తనను ఏకగ్రీ వంగా ఎన్నుకున్న వైద్యులందరికీ డాక్టర్ టీ. సేవ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శాఖ కార్యక్రమాల లో క్రియాశీలకంగా ఉంటూ, రాష్ట్ర కార్యవర్గంతో కలిసి వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# సమగ్ర అభివృద్దే... కూటమి ప్రభుత్వ లక్ష్యం

- **విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్న రాష్ట్రం**
- **అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో శాసనసభ్యులు కన్నా**







**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** పట్టణ, పల్లె ప్రాంతాల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని మాజీ మంత్రి, శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని 19వ వార్డు నందు ఎన్నో ఏళ్లుగా సమస్యగా మిగిలిన బ్రిడ్జిని ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా స్మశాన వాటిక వద్ద మేజర్ స్ట్రోమ్ వాటర్ డ్రైన్ పై 25 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన కల్వర్టు మరియు వింగ్ వాల్స్ నిర్మాణాన్ని ఆయన ప్రారంభించారు. నరసరావుపేట రోడ్ టీ టైం పక్కన 23వ వార్డు నందు 40 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మెటల్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ గత ప్రభుత్వం సృష్టించిన విధ్వంసం నుంచి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్రం వికాసం వైపు పయనిస్తోందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ రామస్వామి, పొలిటికల్ మేనేజర్, డి ఎస్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ దరువూరి నాగేశ్వరరావు,చౌట శ్రీనివాసరావు, మస్తాన్ వలీ, జాన్ బాబు,అవ్వారు శ్రీనివాస్,మరెళ్ల మల్లేశ్వరావు,సయ్యద్ మాబు, శంకరరావు,కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతలో మన సత్తెనపల్లి

- **మండలానికి 4 స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్**

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మొదటిసారి గా ప్రకటించిన స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు - 2025 లో సత్తెనపల్లి మండలం కు మొత్తం 4 అవార్డులు దక్కినట్లు ఎంపిడిఓ బండి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతా అవార్డులను ప్రకటిస్తోందని, అదే బాటలో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు ప్రదానం చేయడం ద్వారా దేశంలోనే మొదటి స్వచ్ఛతా అవార్డులను అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ అవతరించిందని ఆయన తెలిపారు. పల్నాడు జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు/సంస్థలు అవార్డులు దక్కించుకోగా వాటిలో 4 పురస్కారాలు సత్తెనపల్లి మండలం కు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అవార్డ్ గ్రహీతల కు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా, నర్సరావు పేట ఎం ఎల్ ఏ చదలవాడ అరవింద్ బాబు లు నర్సరావుపేట లోని భువన చంద్ర టౌన్ హాల్ లో పురస్కారాలు అందచేసినట్లు ఆయన చెప్పారు. స్వచ్ఛ నగర, మండలాలు, స్వచ్ఛ గ్రామ పంచాయతీలు, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ కార్యాలయాలు, స్వచ్ఛ రైతు బజార్లు, స్వచ్ఛ బస్ స్టేషన్లు, స్వచ్ఛ పరిశ్రమలు మొదలైన వివిధ విభాగాలలో అవార్డులను ప్రకటించినట్లు ఎంపిడిఓ వివరించారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రోత్సాహక అవార్డులు - 2025కు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల కింద స్వచ్ఛతా కార్యకలాపాలపై చేసిన ప్రశంశనీయ కృషిని గుర్తించడానికి ప్రభుత్వం ఈ అవార్డులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. స్వచ్ఛ గ్రామ పంచాయతీ ల విభాగం లో భట్లూరు, గుడిపూడి, నందిగామ లు పురస్కారాలు గెలుచుకున్నట్లు ఎంపిడిఓ వెల్లడించారు. భట్లూరు సర్పంచ్ ఈదర రామారావు, గుడిపూడి సర్పంచ్ తొరటి తిరుపతయ్య, నందిగామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి లు, భట్లూరు పంచాయతీ కార్యదర్శి చెల్లంచెర్ల శ్రీనివాస్ రావు, నందిగామ పంచాయతీ కార్యదర్శులు కుంభా వెంకటేశ్వర్లు, చిలువూరి కృష్ణ ప్రసాద్ లు ఈ పురస్కారాలు అందుకున్నట్లు, ఉత్తమ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్ విభాగంలో నందిగామ లో పనిచేస్తున్న హరిత రాయబారి గరికపాటి మరియమ్మ పురస్కారాన్ని గెలుచుకున్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. తాము గెలుచుకున్న స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ఉద్యమాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్ళేందుకు తమకు స్ఫూర్తినిస్తాయని అవార్డ్ గ్రహీతలు తెలిపారు.

